# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 357 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 14-2-2025 | వెల : .రూ. 5.00




## పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

- విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాశాఖ సూచన
- మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ ప్రీఫైనల్...
- మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పబ్లిక్ పరీక్షలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం నుంచి తదితర అంశాలను -మిగతా 2 లో




## అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

- రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా తదితరుల స్వాగతం
- ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్‌తో చర్చలు
- ఎలన్‌మస్క్‌తోనూ చర్చించే ఛాన్స్
- చారిత్రక బ్లెయిర్ హౌజ్‌లో మోడీకి బస

వాషింగ్టన్,

అమెరికాలో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, ఇతర అధికారులు ప్రధాని మోదీని విమానాశ్రయంలో స్వాగతించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ -మిగతా 2 లో



## 19న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

- కేసీఆర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు
- ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించే అవకాశం

హైదరాబాద్,

ఈ నెల 19న భారత రాష్ట్ర సమితి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరుగనున్నది. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశాశం జరుగనుంది. త్వరలోనే పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుక జరుగనున్నది. ఈ క్రమంలో నే విస్తృత స్థాయి కార్యవర్గాన్ని సమావేశ పరచాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు భేటీ నిర్వాహణకు సంబంధించి పార్టీ కార్యవర్గ -మిగతా 2 లో





## సాంకేతిక రంగంలో సత్తాచాటాలి

**500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య**



- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు ఉపాధి..
- 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్య
- మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించడం గర్వంగా ఉంది
- మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని అవకాశాలు : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

యువత సాంకేతికరంగంలో తమ సత్తాను చాటాలని, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలంగాణ -మిగతా 2 లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

- కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం



న్యూఢిల్లీ,

బీజేపీ పాలిత రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చెయ్యడంతో -మిగతా 2 లో

## పార్లమెంట్ ముందుకు కొత్త ఐటీ చట్టం

- నిరసలన మధ్యే ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్
- విపక్షాల వాకౌట్...లోక్‌సభ మార్చి 10కి వాయిదా



న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురానుంది. దీనిలో భాగంగా ఆదాయపు పన్ను (ఐటీ) నూతన బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. విపక్షాల నిరసనల మధ్యే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బిల్లును లోక్‌సభలో -మిగతా 2 లో



## బీఆర్ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

- క్యాసినో జూదానికి కేంద్రంగా చేశారు
- కేటీఆర్, సంతోష్ కనుసన్నల్లో ఫామ్‌హౌజ్ దందాలు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపణలు

హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌజ్ కోళ్ళపందాల ఘటన దుమారం రేగుతోంది. బీఆర్ఎస్ హయాంలో కేటీఆర్, సంతోష్ కనుసన్న ల్లోనే పోచంపల్లి ఫాంహౌజ్ దందా నడిచిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో యువతను మత్తు లో ముంచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్యాసినో హబ్ గా కేటీఆర్ మార్చారని విమర్శించారు. బీఆర్ ఎస్ హయాంలో రాష్ట్రంలో రాక్షసపాలన సాగింది. కేటీఆర్ డ్రగ్స్ తో తెలంగాణను నాశనం చేశారు.. బినామీలకు క్యాసినో, కోళ్ల పందాలు అప్పగించారని అన్నారు. -మిగతా 2 లో

## బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం



- మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే
- కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

**స్థానిక ఎన్నికలు నిర్వహించలేని దద్దమ్మ రేవంత్**

హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమా[illegible] జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శ[illegible] రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదనేది తేట తెల్లమైందన్నారు. బిసిల్లో ము[illegible] చేర్చడం వల్ల బిసిలకు రిజర్వేషన్లు తగ్గుతాయని చెప్పారు. బిసిలకు కాంగ్రెస్ మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసి జాబితా నుంచి ముస్లింలను తొలగించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ -మిగతా 2 లో

# పదో తరగతి పరీక్షల్లో కీలకమార్పు

(మొదటి తరువాయి)

కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు. విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది. ఇక ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు కూడా ఇస్తున్నారు. దీనివల్ల బుక్‌లెట్‌పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తుంది.

# అమెరికా చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)



రెండు రోజుల పర్యటన కోసం గురువారం అమెరికాకు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానం మేరకు ఆయన అమెరికా పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ‘డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి, భారతదేశం-యుఎస్‌ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడానికి ఎదురుచూస్తున్నాను. మన దేశాలు, మన ప్రజల ప్రయోజనం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం కలిసి పనిచేస్తూనే ఉంటాయి‘ అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తెల్లవారు జామున అమెరికాకు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించిన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలవడానికి. వారు ప్రతినిధి స్థాయి ఫార్మాట్లలో ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు. గురువారం వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగే సమావేశానికి ముందు మోడీ అదనపు సుంకాల కోతలకు సిద్ధమవుతున్నారు. ఇది భారతదేశానికి అమెరికన్ ఎగుమతులను పెంచవచ్చు. అధ్యక్షుడు ట్రంప్, డోజ్ అధిపతి ఎలాన్ మస్క్‌తో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా మోదీకి భారత సంతతి వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ప్రపంచంలోనే అత్యంత ప్రత్యేకమైన అతిథి గృహంలో బస చేస్తున్నారు. 1651 పెన్సిల్వేనియా అవెన్యూలోని బ్లెయిర్ హౌస్ ఆయనకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ భవనం శ్వేత సౌధానికి ఎదురుగా ఉండటం దీని విశేషం. అమెరికాలో పర్యటించే అత్యంత ప్రత్యేకమైన అతిథులకు ఇక్కడ బస ఏర్పాటు చేస్తారు. గతంలో చాలా మంది దేశాధ్యక్షులు, రాజకుటుంబ సభ్యులకు దీనిని విడిదిగా వాడారు. దౌత్యపరంగా ప్రాధాన్యమున్న భవనంగా దీనిని భావిస్తారు. ఇది కేవలం విలాసవంతమైన గెస్ట్‌హౌస్ మాత్రమే కాదు. అమెరికా ఆతిథ్యానికి చిహ్నంగా నిలిచింది. దాదాపు 70 వేల చదరపుటడుగుల్లో నాలుగు భవనాలు అనుసంధానమై ఉండటం దీని ప్రత్యేకత. ఇక్కడ మొత్తం 119 గదులు ఉన్నాయి. వీటిలో 14 బెడ్రూమ్‌లు, 35 బాత్ రూమ్‌లు, మూడు డైనింగ్ గదులున్నాయి. అత్యాధునిక బ్యూటీ సెలూన్ కూడా దీనిలో ఉంది. ఇక్కడి వచ్చిన అతిథులకు ఫైవ్‌స్టార్ ఆతిథ్యం ఇస్తారు. అమెరికా చరిత్రను తెలిపే పురాతన వస్తువులు, ఆర్ట్స్‌తో దీనిని అలంకరించారు. 1824లో ఈ భవనాలను నిర్మించారు. ప్రెస్టోన్ ఫ్రాన్సిస్ బ్లెయిర్ 1837లో కొనుగోలు చేశారు. ఆయన పేరును దీనికి పెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత శ్వేతసౌధానికి అతిథుల తాకిడి గణనీయంగా పెరిగింది. చాలా దేశాధినేతలు, సైన్యాధినేతలు అక్కడే బస చేసేవారు. ఆ తర్వాత 1942లో అమెరికా ప్రభుత్వం ఈ హౌస్‌ను అద్దెకు తీసుకొంది. ఆ ఏడాది చివరి నాటికి 1.56లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బర్డ్‌తో భేటీ అయ్యారు. వీరిద్దరూ పలు అంశాలపై చర్చించారు. డీఎన్‌ఐగా ఆమె నేడు పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం.

# బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఊరుకోం

(మొదటి తరువాయి)

చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నిధులు రావని, నిధులు రావని తెలిసినా స్థానిక సంస్థల ఎన్నికలను ఎందుకు జాప్యం చేస్తున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు. బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ? ’బీసీ జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వం. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని తేటతెల్లమైంది. బీసీల్లో ముస్లింలను చేర్చడంవల్ల బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు దక్కకుండా పోతాయి. కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత అన్యాయం చేస్తోంది. ముస్లింలను బీసీల్లో కలిపితే హిందూ సమాజమంతా తిరగబడటం ఖాయం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం తథ్యం. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బీసీ జాబితాలో నుండి ముస్లింలను తొలగించాల్సిందే. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందే’ అని అన్నారు. ’ఇచ్చిన మాట తప్పుతూ బీసీలను నిండా ముంచుతున్న పార్టీ కాంగ్రెస్. బీసీలంతా కాంగ్రెస్ మోసాలను గుర్తించాలని కోరుతున్నా. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము కాంగ్రెస్‌కు లేదు. మార్చిలోపు స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే తెలంగాణకు నష్టమని తెలీదా?. 15వ గ్రాంట్స్ కమిషన్ నిధులు ఆగిపోతాయని తెలిసి కూడా జాప్యం చేస్తారా?. ఇప్పటికే రెండు దఫాలుగా నిధులు రాలేదు. 73, 74వ రాజ్యాంగ సవరణలను ఉల్లంఘిస్తున్నారు. స్థానిక సంస్థలకు ఐదేళ్లకోసారి తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగం చెబుతోంది. మీరు ఆమోదించిన రాజ్యాంగాన్ని మీరే అవమానిస్తారా. రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరగడం కాదు.. రాజ్యాంగాన్ని అమలయ్యేలా చూడాలి. సర్పంచ్ లేకుంటే గ్రామ సభలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగేదెలా?. గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నా పట్టించుకోరా?. ఓడిపోతామనే భయానికే స్థానిక ఎన్నికలు నిర్వహించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.

# బీఆర్‌ఎస్ పాలనలో యువతను మత్తులో ముంచారు

(మొదటి తరువాయి)

కేటీఆర్, సంతోష్ కుమార్ లకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. బీఆర్ ఎస్ హయాంలో సన్ బర్న్ పార్టీలో పేరుతో హైదరాబాద్ లో పాశ్చాత్య సంస్కృతిని తీసుకొచ్చిన చరిత్ర బీఆర్ ఎస్ నేతలదని విమర్శించారు. జన్వాడ ఫాం హౌ జ్ కేసులో డ్రగ్స్ ఇచ్చిన కేసులో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి లిందని అనుమానాలు వ్యక్తం చేశారు. అన్నారు. ఫాంహౌజ్ లలో క్యాసినో, పేకాట, కోళ్ల పందేలు ఆడి స్తూ తెలంగాణ సమాజాన్ని జూదం వైపు మళ్లిస్తున్నారని అన్నారు. కేటీఆర్ అండతోనే ఇలాంటి పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ లో జరిగే అన్ని రకాల జూదాలకు కేటిఆరే నాయకుడు. బీఆర్ ఎష్ నేతలు ఏదో అవినీతిలో భాగస్వాములే అన్నారు. అందరిపైనా విచారణ జరిపి తెలంగాణ యువతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.



# సాంకేతిక రంగంలో సత్తాచాటాలి

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మరో కొత్త మైక్రోసాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించుకోవడం మనందరికీ గర్వకారణంగా ఉందని తెలిపారు. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందని అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ విస్తరణలో భాగంగా నూతన భవనాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఏఐ సెంటర్ ఏర్పాటుకు మైక్రోసాఫ్ట్‌తో తమ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఇటీవలే 25 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్ క్రియేట్ చేసిందని తెలిపారు. ఇది యువతకు మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తు ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దేనని ఉద్ఘాటించారు. ఈ భాగస్వామ్యంతో తెలంగాణ, మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెట్టడంతో పాటు గవర్నెన్స్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించనుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ పెట్టుబడి తమ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు మెంటార్షిప్, ఏఐ టూల్స్, గ్లోబల్ నెట్‌వర్క్ యాక్సెస్‌ను చేస్తుందని అన్నారు. తమ ప్రభుత్వ సహకారంతో మైక్రోసాఫ్ట్ ఏఐ సెంటర్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కేంద్రం ఏఐ నాలెడ్జ్ హబ్ సహా క్లౌడ్ ఆధారిత ఏఐ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరణల పట్ల మీ నిబద్ధత మా తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# 19న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

(మొదటి తరువాయి)

నిర్వహణ అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, పార్టీ నిర్మాణం, నిర్మాణాత్మక అంశాలపై చర్చించనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలలపై చర్చించడంతో పాటు వాటిని ఎండగట్టేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి.. ప్రజలను చైతన్యం చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ, ఎంపీలు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పోరేషన్ ఛైర్మన్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు.. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు హాజరవుతారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలమీద ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణపై సమగ్ర చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలను సాధించుకుంటూ, తమ హక్కులను తాము కాపాడుకునే దిశగా రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసేందుకు పార్టీ నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలు విధానాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. సమగ్ర చర్చ జరిపి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే కీలక సమావేశం కాబట్టి ఆహ్వానితులందరూ రావాలని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

(మొదటి తరువాయి)

రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. మైతేయి, కుకీ తెగల మధ్య జరుగుతున్న ఘర్షణల కారణంగా మణిపూర్ అట్టుడు కుతోంది. ఈ క్రమంలో సీఎం రాజీనామా చేశారు. మణిపూర్ అల్లర్ల సందర్భంగా సీఎం బీరేన్ సింగ్ ఒక వర్గానికి కొమ్ము కాస్తున్నారని, ఒక వర్గాన్ని కావాలనే రెచ్చగొట్టి అల్లర్లకు మద్దతు ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై విమర్శలకు దిగారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే విశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉండటం.. సొంత పార్టీ నేతలు విప్ ధిక్కరించి వ్యతిరేకంగా ఓటు వేసే పరిస్థితులు ఉన్నందున.. పార్టీ అధిష్టానం సీఎం బీరేన్ సింగ్ తో రాజీనామా చేయించింది. మణిపూర్ లో మే 2023 నుంచి అల్లర్లు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. అల్లర్లను నివారించడంలో విఫలమయ్యారనే విమర్శల నడుమ.. ఆదివారం (ఫిబ్రవరి 9 సీఎం రాజీనామా చేశారు. దీంతో తాజాగా రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. మే 2023 నుంచి మణిపూర్?లో తీవ్రమైన హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. నవంబర్ 7న జిరిబామ్‌లోని జైరాన్ గ్రామంలో హ్మార్ తెగకు చెందిన ఒక మహిళ, ముగ్గురు పిల్లలను మైతేయి మిలిటెంట్లు హత్య చేయడంతో మణిపూర్?లో మరోసారి అల్లర్లు తీవ్రరూపం దాల్చాయి. దీనికి ప్రతీకారంగా నవంబర్ 11న మైతేయి వర్గంపై కుకీ తీవ్రవాదులు ఎటాక్ చేశారు. అప్పట్నుంచి మణిపూర్ రావణకాష్టంలా మండుతూనే ఉంది. ప్రభుత్వం అల్లర్లను అదుపు చేయడంలో విఫలమైందని సొంత పార్టీ నేతలే తిరుగుబాటుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో సీఎం బీరేన్ సింగ్ రాజీనామా చేయగా.. ఆ తర్వాత రాష్ట్రపతి పాలన విధిస్తూ తాజాగా కేంద్రం నిర్ణయం తీసుకుంది.

# పార్లమెంట్ ముందుకు కొత్త ఐటీ చట్టం

(మొదటి తరువాయి)

ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో ప్రకటించిన మేరకు బిల్లును తీసుకుని వచ్చారు. అయితే విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. బిల్లుకు నిరసనగా వాకౌట్ చేయడం గమనార్హం. అనంతరం కాసేపటికే లోక్‌సభ మార్చి 10కి వాయిదా పడింది. 1961లో రూపొందించిన ఆదాయపు పన్ను చట్టానికి, ఎన్నో సవరణలు జరిగాయి. దీంతో సంక్లిష్టంగా తయారైంది. పన్ను చెల్లింపుదార్లకు వ్యయాలూ పెరిగాయి. దీంతో ఈ చట్టాన్ని సమీక్షించి, సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఆ మేరకు ఇప్పుడు బిల్లును రూపొందించారు. ఈ చట్టాన్ని సమీక్షించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఒక అంతర్గత కమిటీని ఏర్పాటు చేసింది. చట్ట సమీక్షకు 22 ప్రత్యేక సబ్ కమిటీలనూ ఏర్పాటు చేశారు. మొత్తం మీద కొత్త చట్టం సమీక్ష నిమిత్తం 6500 సలహాలను ఆదాయ పన్ను విభాగం అందుకుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, కొత్త బిల్లు తీసుకొచ్చారు. మొన్నటి బడ్జెట్‌లో కూడా ఆదాయపు పన్ను విషయంలో సరళీకరణ చేపట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా కొట్ట ఐటి చట్టానికి ఇటీవలే కేబినేట్ ఆమోదించింది. దానికి చట్టబద్దత కల్పించేందుకు పార్లమెంటు ముందుకు తీసుకుని వచ్చారు.

## తెలుగు పంచాంగం 14/2/2025, శుక్రవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:46
సూర్యాస్తమయం: సాయంత్రం 6:13
తిథి:
కృష్ణ పక్ష ద్వితీయ: ఫిబ్రవరి 13 రాత్రి 8:22 నుండి ఫిబ్రవరి 14 రాత్రి 9:52 వరకు
కృష్ణ పక్ష తృతీయ: ఫిబ్రవరి 14 రాత్రి 9:52 నుండి ఫిబ్రవరి 15 రాత్రి 11:52 వరకు
నక్షత్రం:
పూర్వ ఫల్గుని: ఫిబ్రవరి 13 రాత్రి 9:07 నుండి ఫిబ్రవరి 14 రాత్రి 11:09 వరకు
ఉత్తర ఫల్గుని: ఫిబ్రవరి 14 రాత్రి 11:09 నుండి ఫిబ్రవరి 16 ఉదయం 1:39 వరకు
శుభ సమయాలు:
అమృతకాలం: మధ్యాహ్నం 4:12 నుండి సాయంత్రం 5:56 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:07 నుండి 12:53 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 11:04 నుండి మధ్యాహ్నం 12:30 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:22 నుండి సాయంత్రం 4:48 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 9:04 నుండి 9:50 వరకు, మధ్యాహ్నం 12:53 నుండి 1:38 వరకు
వర్జ్యం: ఉదయం 7:06 నుండి 8:52 వరకు
పండితుల సూచన:
శుక్రవారం రోజున లక్ష్మీదేవిని పూజించడం శ్రేయస్కరం. దీంతో ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సేవలు ప్రశంసనీయం

– డాక్టర్ డి. కోటేశ్వరరావు




**ఆమనగల్లు, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రూరల్ క్లబ్బులకే ఆదర్శమని లయన్ డాక్టర్ డి. కోటేశ్వరరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధికారిక పర్యటనలో భాగంగా లయన్స్ క్లబ్ సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో 2024 – 2025 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ చేసిన సేవా కార్యక్రమాలకు సంబంధించిన ఫోటో గ్యాలరీను పరిశీలించారు. సామాజిక సేవలో ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని, దీనికి కావలసిన సహాయ సహకారాలు అందించేందుకు తాను సిద్ధమని డాక్టర్ డి. కోటేశ్వరరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఏర్పడి 40 సంవత్సరాలు పూర్తవుతున్నా క్లబ్ సభ్యుల కృషి పట్టుదల ఏ మాత్రం తగ్గలేదని అన్నారు. క్లబ్ సభ్యుల సహకారం ద్వారా చేసే సేవా కార్యక్రమాలు చాలా గొప్పవని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డిని శాలువా మరియు మెమెంటోలతో సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలకు 2024 – 2025 సంవత్సరానికి గాను ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ సురేష్ జాగ్నాని, క్యాబినెట్ సెక్రటరీ సత్యనారాయణ, జిఐటి కోఆర్డినేటర్ యాదయ్య, క్లబ్ మాజీ గవర్నర్లు జి. చెన్న కిషన్ రెడ్డి, రమేష్ బాబు, రాధాకృష్ణ, రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ సంపతి జనార్దన్ రెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, కండె సత్యం,జిల్లా చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

– టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్




**షాద్ నగర్, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్ నగర్ జూనియర్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతున్న టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. లక్ష్మీ నివాస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. తన మాటల్లో, విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో స్కాలర్షిప్‌లు విడుదల కాకపోవడం, మెస్ & కాస్మొటిక్ చార్జీలు మంజూరు కాకపోవడం, గురుకులాల్లో మెను అమలు కాకపోవడం మరియు ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పెరగడం ఉన్నాయి. యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం లేదని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయకుండా విద్యార్థులపై అదనపు భారం మోపుతున్నారని అన్నారు. కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం లేదని ఆరోపించారు. విద్యా శాఖకు మంత్రి లేకపోవడం విద్యా విధానంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని లక్ష్మీ నివాస్ అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నుకున్నాం. కానీ, విద్యార్థుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది" అని అన్నారు. విద్యా రంగ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ హెచ్చరించారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విద్యా విధానంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని టీఎస్–ఎస్ఓ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ షాద్ నగర్ మండల కమిటీ సభ్యులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న రమావత్ రవీంద్ర కుమార్



**కొండమల్లెపల్లి, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కొండమల్లెపల్లి పట్టణంలోని సాయి కృపా పంక్షన్ హాల్‌లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మరియు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నేనావత్ కృష్ణా సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేవరకొండ మండల పరిధిలోని గిరిజా నగర్ తండా గ్రామానికి చెందిన నేనావత్ హరిలాల్ కుమారుడు నేనావత్ కృష్ణా మరణించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా, గిరిజా నగర్ తండాలో నిర్వహించిన సంవత్సరికం కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేనావత్ కృష్ణా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, మాజి ఎంపీపీలు వాస్య నాయక్, పార్వతి చందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోతిలాల్, మునుకొండ్ల విష్ణు వర్ధన్ రెడ్డి, మాజి సర్పంచ్ మట్టిపల్లి వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలు పరిశీలించిన ఎంపీడీవో



**యాచారం,ఫిబ్రవరి 13 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండలం పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఎంపీడీవో సురేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వేసవిలో నర్సరీలకు చలవ పందిరీలో ఏర్పాటు చేసుకోవాలని. నర్సరీలో ఉన్న మొక్కలకు ప్రతిరోజు నిరందించి పెంచి పోషించాల న్నారు .వేసవిలో మొక్కలు ఎండిపోకుండా నిర్వాకులు కూడా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. యాచారం మండల పరిధిలో యాచారం మొండిగౌటల్లి , చింతపట్ల, గ్రామాల్లో నర్సరీలో పెంచుతున్న మొక్కలను ఎంపీడీవో పరిశీలించారు. ఎండిపోయిన మొక్క స్థానంలో తిరిగి కొత్త మొక్క నాటి బతికించాలన్నారు .

## నేడు ఆమనగల్లులో ఉచిత మెగా వైద్య శిబిరం




**ఆమనగల్లు, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లులోని ప్రముఖ ఆరోగ్య సంస్థ శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో, డా. బి. శ్రీనివాస్ (వాసు) ప్రత్యేకమైన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. మెడిసిటీ హాస్పిటల్ సంయుక్త భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ వైద్య శిబిరం నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీ సత్య హాస్పిటల్ ప్రాంగణంలో జరగనుంది. ఈ మెగా వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్లు, స్త్రీల ఆరోగ్య నిపుణులు మరియు ఇతర వైద్య నిపుణులు అందుబాటులో ఉంటూ రోగులను పరీక్షించి, అవసరమైన చికిత్స సూచించనున్నారు. ఉచిత వైద్య పరీక్షలు, బిపి మరియు షుగర్ టెస్టులు పూర్తిగా ఉచితం, అన్ని ఇతర పరీక్షలపై 50% రాయితీ, స్త్రీల ఆరోగ్య నిపుణురాలు ప్రత్యేకంగా అందుబాటులో ఉంటారు. డా. బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణ అందరికీ అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.


## నాణ్యతను గెలవాలి.. వ్యాపారంలో ఎదగాలి..

–షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకులు వై రవీందర్ యాదవ్
–షాద్ నగర్ లో గోల్డెన్ బావర్చి హెూటల్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్



**షాద్ నగర్, ఫిబ్రవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ లో గోల్డెన్ బావర్చి హెూటల్ ను ప్రారంభించిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ యజమాని శివశంకర్ యాదవ్ కు అభినందనలు తెలిపిన యువ నేత ప్రజల ఆకలి తీర్చే హెూటల్ నిర్వహణకు సంబంధించి నాణ్యత అత్యంత ప్రధానమని, దానిని సాధించగలిగితే వ్యాపారంలో ఇంతింతై ఎదుగుతారని మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో గోల్డెన్ బావర్చి హెూటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులు కొత్త ఆలోచనలతో ముందుకు సాగి వ్యాపారంలో విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో మాజీ పిఎస్సిహెచ్ చైర్మన్ విట్టల్, హాలో వెంకట్ రెడ్డి, దేవేందర్ యాదవ్, హాలో కోస్గి శీను, రాజేంద్ర గౌడ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు..


శ్రీరస్తు! శుభమస్తు !! కళ్యాణమస్తు !!!
వివాహ మహోత్సవ ఆహ్వాన శుభ పత్రిక
శ్లోకం : ఆదిత్యాది గ్రహస్సర్వే స్వనక్షత్ర స్వరాశయః
కుర్వంతు మంగళం తాభ్యాం యయోరుద్వాహ పత్రికః
స్వస్తిశ్రీ చాంద్రమానేన క్రోధినామ సంవత్సర మాఘ శు॥ విదియ
తేది 14-02-2025 శుక్రవారం రోజు ఉదయం 08-45 ని.లకు
పుబ్బ నక్షత్రయుక్త మీన లగ్న శుభపుష్కరాంశమున
మా ప్రథమ పుత్రుడు
చి॥ అనిల్ కుమార్
వివాహము
చి॥ల॥సౌ॥ అజంతా (స్వప్న) తో
(హైద్రాబాద్, కమ్మగూడ వా॥లు శ్రీమతి&శ్రీ ఆదేపు అలివేల - శ్రీను గార్ల ఏకైక పుత్రిక)
మీ రాక మాకోరిక కల్పించుకోవాలి తీరిక కళకళలాడాలి మా కళ్యాణ వేదిక ఏడడుగుల బంధం అనుబంధమై మూడుముళ్ళై కొంగుముడి బ్రహ్మముడిగా రంగుల హరివిల్లై ఆనందపు తలంబ్రాలు జల్లులుగా కురిసే కళ్యాణ వేళ మీ ఆశీస్సులకై ఇదే మా ఆహ్వానము.
కళ్యాణ వేదిక :
ఆకృతి గార్డెన్
గ్రా॥ & మం॥ వెల్దండ,
జిల్లా నాగర్‌కర్నూల్
తమ ఆగమనాభిలాషులు
శ్రీమతి&శ్రీ ఈదులపల్లి సాలమ్మ - బచ్చయ్య
గ్రా॥ & మం॥ వెల్దండ, జిల్లా నాగర్‌కర్నూల్
ఎదిరె శ్రీదేవి-అర్జున్, వస్పుల స్వరూప-మల్లేష్ గార్ల మరియు బంధుమిత్రుల అభినందనలతో



## చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన పూజారిని కలిసిన ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సభ్యులు



**చిలుకూరు, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన పూజారి శ్రీ రంగరాజన్‌ను చిలుకూరు దేవాలయ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి (ఎస్సీ ఆర్ పి ఎస్) సభ్యులు. ఈ సందర్భంగా ఎస్సీ ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల నర్సింహా మాట్లాడుతూ, రామ రాజ్యం పేరిట రంగరాజన్‌పై జరిగిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, విచారం వ్యక్తం చేశామని అన్నారు. మునివాహన సేవ వంటి కార్యక్రమం, అంటే ఒక దళితుణ్ణి భుజాలపై మోస్తూ ఆలయ ప్రవేశం చేపించడం వంటి సమాజంలో అసమానతలు రూపుమాపే ప్రయత్నాలు చేస్తున్న ఒక గొప్ప వ్యక్తిపై దాడి జరగడం దురదృష్టకరమని అన్నారు. దాడి చేసిన వారిని ఎంత బలమైన వ్యక్తులైనా, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఆర్ పి ఎస్ డిమాండ్ చేసింది. ఇటీవంటి దాడులు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఖండించాలని ఎస్సీ ఆర్ పి ఎస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆర్ పి ఎస్ సభ్యులు మ్యాతరీ బలరాం, దేవేంద్ర అప్ప, కీర్తి శేషులు కర్నె శ్రీశైలం సతీమణి సుమలత, సిబి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదం వలన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

**-కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వాగ్దానం చేసిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తాం**
**-ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అన్ని పథకాలను అమలు చేస్తాం... షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-కొందుర్గ్ మండలంలో 1.47 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



**కొందుర్గ్, ఫిబ్రవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని రేగడి చిల్కమర్రి గ్రామంలో సి.ఆర్.ఆర్ ఎస్సీ ప్లాన్ క్రింద 15.00 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు, 6.0 లక్షల డీఎంఎఫ్టి నిధులతో నిర్మించే సీసీ రోడ్డు, ఏస్.డీ.ఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా అదేవిధంగా ఉత్తరాస్ పల్లి గ్రామంలో డిఎంఎఫ్టి నిధులు 6.0 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముట్ పూర్ గ్రామంలో సి.ఆర్.ఆర్ ఎస్సీ ప్లాన్ క్రింద 7.00 లక్షలతో సిసి రోడ్డు 3.00 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కొందుర్గ్ మండల కేంద్రంలో 20.00 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి, చిన్న ఎల్కి చెర్ల గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద పది లక్షల తో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 50.00 లక్షల ఏస్.డీ.ఫ్ వీధులతో చిన్న ఎల్కిచర్ల నుంచి మొగలిగిద్ద వరకు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. గంగన్న గూడ గ్రామంలో ఎఫ్డీఆర్ నిధులు 41.00 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదం వలన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వాగ్దానం చేసిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తామని, గ్రామాలలో అభివృద్ధితో పాటు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలను ప్రారంభించామని, మిగతా వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. రేగడి చిలకమర్రి నుండి రామచంద్రా పురం వరకు బిటి రోడ్డు ను కూడా తొందరలో మరమ్మత్తుల పనులు మొదలు పెడతామని అలాగే మధ్యలో కల్వర్టులకు సంబంధించి సుమారు మూడు కోట్ల వరకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. టేకులపల్లి బ్రిడ్జి, లాలాపేట బ్రిడ్జి, కొందుర్గు ఉమ్మెంతాల రోడ్డు, ముఖ్యమైన రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రైతు దీక్ష ఏర్పాట్లను పరిశీలించిన నేతలు



**ఆమనగల్, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫిబ్రవరి 18న ఆమనగల్ పట్టణంలో జరగనున్న టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) రైతు దీక్ష కార్యక్రమం ఏర్పాట్లను మాజీ శాసనసభ్యుడు జైపాల్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్, ఎన్. అనురాధ పత్యానాయక్, దశరథ్ నాయక్, గంప వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ నరసింహారెడ్డి, లచ్చిరాం నాయక్, సయ్యద్ ఖలీల్, గుత్తి బాలస్వామి, రమేష్ నాయక్, వడ్డే వెంకటేష్, వరికుప్పల గణేష్, సాయిలు, యాదయ్య, సతీష్, శివకుమార్, హేమ్లా నాయక్, గణేష్ నాయక్, శివ, సైదులు గౌడ్, ప్రవీణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నేతలు కార్యక్రమ స్థలాన్ని పరిశీలించి, ఏర్పాట్లపై స్థానిక వారికి సూచనలు చేశారు. కేటీఆర్ పాల్గొనే ఈ దీక్షను విజయవంతం చేయడానికి కార్యకర్తలను ప్రోత్సహించారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన వడ్త్యావత్ విశాల్



**ఆమనగల్, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాల్లో ఆమనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి వడ్త్యావత్ విశాల్ ప్రతిభను ప్రదర్శించాడు. మంగళవారం విడుదలైన ఫలితాలలో విశాల్ %చీూూ% స్కోర్ 83.8762939 సాధించి తన సత్తా చాటాడు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. మాధవరావు, భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఆకుల కృష్ణయ్య మాట్లాడుతూ, "విశాల్ అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి కష్టపడి పనిచేశాడు. అతని సాధనకు మా కళాశాల గర్విస్తోంది" అని తెలిపారు. విశాల్‌ను తల్లిదండ్రులు సరోజ, లక్ష్మణ్, కళాశాల అధ్యాపకులు, స్నేహితులు అభినందించారు. విశాల్ మాట్లాడుతూ, "నా విజయానికి తోడ్పడిన మా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు. త్వరలో జరగనున్న జేఈఈ అడ్వాన్స్ పరీక్షలకు మరింత కష్టపడి మంచి ర్యాంక్ సాధించడానికి ప్రయత్నిస్తాను" అని తెలిపాడు. అతని విజయంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రతిష్ట మరింత పెరిగింది. విశాల్ లక్ష్యం ఐఐటీలో ప్రవేశం పొందడం. ఈ విజయంతో అతని ఆశలు లేకలపాటిగా మెరుగుపడ్డాయి. కళాశాల యాజమాన్యం, సిబ్బంది అతనికి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేరమ్మ యాడి మరియు సేవాలాల్ దేవాలయానికి 2,22,000/- విరాళం

**-విరాళ దాత ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**
**-విరాళ దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు**



**ఫరూక్ నగర్, ఫిబ్రవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రపంచంలోనే అన్ని జీవరాశుల కన్నా మానవజన్మ ఎంతో ఉన్నతమైనదని, భగవంతుడు మనకు అన్ని సకల సదుపాయాలు కల్పించిన మానవ జీవితంలో కొద్దో గొప్పో, పత్రమో, పుష్పమో మనకు తోచింది భగవంతునికి సమర్పించుకోవాలని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండల కడియాల కుంట తండాలో బంజారాల ఆరాధ్య దైవాలైన మేరమ్మ యాడి మరియు సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాల ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవాలయంలోని విగ్రహాల కొరకై గతంలోనే 2,22,000/- రూపాయల భారీ విరాళాన్ని ఇచ్చారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గతంలో ప్రకటించిన భారీ విరాళం సందర్భంగా తండావాసులు ఆయనను అభినవకర్ణునిగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో దైవాన్ని మించింది లేదని, దేవాలయాల వలన ప్రతి మనిషిలో శాంతి చేకూరుతుందని, ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరుగుతుందని, నిత్య దేవాలయ దర్శనం వలన ప్రజలకు అంతా మంచే జరుగుతుందని, భారత దేశ చరిత్రలో హిందూ దేవాలయాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరుక్ నగర్ మండల్ మాజీ వైస్ ఎంపిపి మౌనికహరిక్రిష్ణ గౌడ్, కాశిరెడ్డిగూడ మాజి సర్పంచ్ దీన శంకర్, ఉపసర్పంచ్ రెడ్యానాయక్, పాపి రెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, గ్రామపెద్దలు తావ్ సింగ్, సేవ్య, రాజు, మోహన్, రాంచందర్, నరేందర్, శ్రీను, మరియు బిఆర్ఎస్ యువనాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఎల్వోసీ అందచేత



**ఉర్కొండ, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఉర్కొండ మండలంలోని ఉర్కొండపేట గ్రామానికి చెందిన ఒక మహిళ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి 15 రోజుల క్రితం రూ.2.50 లక్షలు, నేడు మరో రూ.2.50 లక్షలు, మొత్తం రూ.5 లక్షలు ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకులు మహిళ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహం, కళశముపూజలు



**కొత్తకోట, ఫిబ్రవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గురువారం కొత్తకోట పట్టణంలో శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఊరేగింపు, కళశంపూజలలో పాల్గొన్న వనపర్తి ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్. శ్రీకృష్ణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవాలయము ఉత్సవ విగ్రహం కలశములను కొత్తకోట పట్టణంలోని రాఘవేంద్ర టెంపుల్ దగ్గర నుండి నూతన దేవాలయంకు తీసుకువచ్చే సన్నాహాల్లో భారీ ఎత్తున ఊరేగింపు గా మేళ తాళాలతో, భజనలు, చిన్నారుల, మహిళల కోలాటాలతో, శ్రీకృష్ణ ఆలయానికి బయలుదేరిన భక్తులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, ఊరి పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వనపర్తి కార్టూనిస్ట్ కు సన్మానం



**వనపర్తి, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
జీ వి ఆర్ కల్చరల్ ఫౌండేషన్ హైదరాబాద్, హాస్యానందం మాస పత్రిక సంయుక్తంగా గత నెలలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర స్థాయి కార్టూన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో.వనపర్తి పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కొండకింది శేషిరెడ్డి పాల్గొని విజేతగా నిలిచి క్యాష్అవార్డునుగెలుచుకున్నరు.ప్రభుత్వ పాఠశాలలలోని విద్యను కీర్తిస్తూ వేసిన కార్టూనులు ఈ పోటీలలో ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. శ్రీత్యాగరాయ గాన సభ హైదరాబాద్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యాక్రమంలో నగదు పురస్కారం, జ్ఞాపిక కె వి రమణాచారి చేతులమీదుగా అందుకొన్నట్లు ఆయన తెలిపారు.వనపర్తికి చెందిన కళాకారుడు ఈ సన్మానం గర్వించదగిన విషయం అని శేషిరెడ్డిని సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడు ఉపాధ్యాయులు భైరోజు చంద్రశేఖర్, సేక్యానాయక్ , విజయభాస్కర్ రెడ్డి, బౌద్ధారెడ్డి,రాములు, డా.శ్యాంసుందర్,కురుమూర్తి,బక్కన్న, ఆయనను అభినందించి సన్మానించారు.

## కులగణన సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**–కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్**



**ఫిల్మ్ నగర్, ఫిబ్రవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వేపై సంచలన నిర్ణయం తీసుకున్నదని సర్వేలో పాల్గొనని వారికోసం, మరోసారి అవకాశం ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క తెలిపిన నేపథ్యంలో తెలంగాణ ప్రజలు కులగనన సర్వేను సద్వినియోగం చేసుకోవాలని కాటూరి రమేష్ తెలిపారు. సర్వేలో భాగంగా ఈనెల 16 నుంచి 28 వరకు వివరాలు ఇవ్వాలని సూచించారు సర్వేలో 3.1% మంది ప్రజలు పాల్గొనలేదని, కొత్త సర్వేలో వారు వివరాలు ఇచ్చి రాష్ట్ర జనాభా లెక్కల్లో పేరు వచ్చేలా చూసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన లో ప్రజలు పాల్గొనాలని కాటూరి రమేష్ విజ్ఞప్తి చేశారు.

# సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు



**కల్వకుర్తి, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని వెల్టూర్ గ్రామ జెడ్పీ.హెచ్.ఎస్ పాఠశాలలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15, 2025 (శనివారం) నాడు సబ్ జూనియర్ బాల, బాలికల కబడ్డీ జట్ల ఎంపికలు జరుగనున్నట్లు జిల్లా అధ్యక్షులు ముచ్చర్లపల్లి జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ తెలిపారు. వారు మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో ఉదయం 8 గంటల నుండి ఎంపిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు తేది: 01-04-2009 తర్వాత జన్మించి ఉండటం, బాల బాలికలు 55 కేజీల లోపు బరువు కలిగి ఉండటం, ఆధార్ కార్డు, SSC మెమో, బోనా ఫైడ్ సర్టిఫికేట్ తీసుకుని రావాలని సూచించారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు పూర్తి వివరాల కోసం ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. రమేష్, మోహన్ లాల్‌లను ఫోన్ నంబర్లు 9951629694, 9912524385 సంప్రదించగలరు అని తెలియజేశారు.

## తెలంగాణ బంద్ కోసం పిలుపునిచ్చిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

**వెల్దండ, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఇప్పటికే తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని వారు రాజ్యాంగ వ్యతిరేకమని, నిర్ణయాలు తీసుకునే ముందు నేషనల్ ఎస్సీ కమిషన్ సంప్రదించి ఉండవలసిందని అన్నారు. బంద్ పిలుపుతో శుక్రవారం ఆర్టీసీ బస్సులు, విద్యాసంస్థలు, పెట్రోల్ బంకులు, ఇతర సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందని మాల మహానాడు నాయకులు తాండ్ర చెన్నయ్య, జంగిలి శీను, ఎంపీటీసీ నిరంజన్ తదితరులు వివరించారు. ఈ నేపథ్యంలో, బంద్‌లో పాల్గొని తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని వారు ప్రజలను కోరారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.


"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ఐటీ టవర్ సాధించింది నిరంజన్ రెడ్డి

**-మంది పనులకు మంగళ హారతులు పడుతున్న కాంగ్రెస్**
**- నందిమల్ల అశోక్ బి ఆర్ ఎస్ మీడియా కన్వీనర్**







GOVERNMENT OF TELANGANA
INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS DEPARTMENT

Lr.No.1071258/ITE&C/2023 dt:29.09.2023

From
The Principal Secretary to Government
ITE&C Department
Room No.24, 3rd floor,
Dr. B.R.Ambedkar Telangana Secretariat
Hyderabad

To
The Vice Chairman & Managing Director
TSIIC Ltd
6th floor, Parisrama Bhavanam
5-9-58/B, Fateh Maidan Road
Basheerbagh, Hyderabad

Sir,

Sub: ITE&C Dept – Establishment of IT Tower in Wanaparthy District – Administration Sanction accorded - Reg.

****

It is to inform that, Government of Telangana vide ICT Policy and Rural Technology Policy have given special impetus towards the development of Tier-II cities, Towns and Rural areas as IT Hubs. The vision of the Government is to have a comprehensive socio economic development in the State and create employment opportunities for local youth.

2. Government of Telangana intends to develop an IT Tower in Wanaparthy District. In this regard, an extent of Acs.2.00 in Sy.No.167 of Nagavaram Shivar, Wanaparthy Mandal, Wanaparthy District has been identified for establishment of IT Tower.

3. Government hereby accord administrative sanction for an amount of Rs.22.00 Crores (Rupees Twenty Two Crores only) for setting up of IT Tower with a builtup space of 25,000 sq ft (250 seater capacity) in the land admeasuring Acs.2.00 in Sy.No.167 of Nagavaram Shivar, Wanaparthy Mandal, Wanaparthy District.

4. It is further to inform that the funding for the aforesaid project will be met from the ITE&C Dept Infrastructure budget provided to TSIIC on a quarterly basis.

5. TSIIC is requested to take further necessary action accordingly.

Yours faithfully,
Sd/- Jayesh Ranjan
Principal Secretary to Government

Copy to:
The PS to Hon'ble Minister for Agriculture, Co-operation & Marketing
The Collector, Wanaparthy District

// F.B.O. //

Director, Telangana IT Investments

**వనపర్తి, ఫిబ్రవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా కేంద్రంలో 250 మంది ఐ.టి నిపుణులు పని చేసేవిధంగా ఎంతో మంది యువతను నైపుణ్యం కలిగిన మేధావులుగా తయారు చేయడానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అహర్నిశలు కృషి చేసి సాక్షాత్తు ఐ.టి శాఖ మంత్రి కె.టి. ఆర్ ని ఒప్పించి నాగవరం శివారు సర్వే నం 167 నందు 2.00 ఎకరాల భూమిని కేటాయించి 22కోట్ల రూపాయలు మంజూరు చేయించి తేది29.09.2023రోజు కె.టి.ఆర్తో శంకుస్థాపన చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్న విషయం మర్చి కాంగ్రెస్ ప్రణాళిక బోర్డు చైర్మన్ ఎం.ఎల్.ఏ కొత్తగా మేము ఐ.టి టవర్ మంజూరు చేయించినామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది.ఐ.టి.టవర్ శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసి ఆ ప్రాంతములో మాజీ మంత్రి ప్రయోజనాల కోసం ఐ.టి టవర్ మంజూరు చేశారని ఈ ప్రాజెక్టును నిలిపివేస్తామని నానా యాగీ చేసిన ఏం.ఎల్.ఏ యాథావిధిగా మంజూరు అయిన ఐ.టి టవర్ నా కృషి అని ప్రకటించుకోవడం అశ్చర్యంగా ఉంది. మంజూరు చేసిన పథకాలు కాకుండా కొత్తగా అభివృద్ధి సాధించి చెప్పుకుంటే హర్శిస్తారని హితవు చెబుతూ సంతోషం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సాధించిన ఐటీ టవర్ నిలబెట్టిందుకు ప్రజల తరపున హర్షం వ్యక్తం చేస్తున్నాము అదేవిధంగా పట్టణ నడిబొడ్డులో ఉన్న పాలిటెక్నిక్ దురస్తీ కోసం అనాడు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంజూరు చేయించిన నిధులు,పాలిటెక్నిక్ హాస్టల్ నిర్మాణాల కోసం మంజూరు చేయించిన నిధులు కూడా తీసుకొచ్చి పునః నిర్మాణం చేస్తే సంతోషిస్తాం. ఇకనైనా అభివృద్ధిని అగ్రభాగములో నిలిపిన నిరంజన్ రెడ్డి మీద నిందలు మాని అభివృద్ధిలో పోటీపడితే ప్రజలు హర్షిస్తారు మీ పదవులకు న్యాయం జరుగుతుంది

# నలుగురు కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న నలుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా ప్రమోషన్ కల్పిస్తూ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పట్టీలు అందజేశారు. జిల్లా పోలీస్ వ్యవహారాల్లో దీర్ఘకాలం నుండి అంకిత భావంతో సేవలు అందిస్తున్న వీరికి ఈ ప్రమోషన్ ప్రాప్తించింది. హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొందినవారిలో 308 శ్యాంసుందర్ (98 బ్యాచ్) పోలీస్ కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్నారు. 482 సురేందర్ (95 బ్యాచ్) నాగర్ కర్నూల్ పీఎస్‌లో పనిచేస్తుండగా, 1680 వెంకటేష్ (95 బ్యాచ్) కల్వకుర్తి పీఎస్‌లో, పర్వతాలు (2000 బ్యాచ్) అచ్చంపేట పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వారికి పట్టీలు అందజేసి, తదుపరి డ్యూటీలను అంకిత భావంతో నిర్వహించాలని సూచించారు. ఈ ప్రమోషన్‌కి కారణమైన వారి సేవల్ని ప్రశంసిస్తూ, సదా క్రమశిక్షణతో పనిచేయాలని అభినందనలు తెలియజేశారు.



నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 14 ,ఫిబ్రవరి 2025

# కులగణనలో ఆదర్శంగా నిలిచిన తెలంగాణ

సర్వేలో పాల్గొనని వారికోసం మరో ఛాన్స్
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**కరీంనగర్,**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్నింటికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగించినట్లు చెప్పారు. భారాస నేతలు చెబుతున్నట్లు ఇది రీసర్వే కాదని పొన్నం స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనని భారాస నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంటే భారాస అగ్ర నేతలు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. 'భాజపా వ్యాపారులస్తుల అనుకూల పార్టీ. కులగణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదు. ప్రజల అకాంక్షలకి అనుగుణంగా తెలంగాణలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి. సర్వే పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇది. రాజకీయ విమర్శల కొసమే భాజపా నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారు. ముస్లిం కమ్యూనిటీలోని పేద ముస్లింలు బీసీలోనే కొనసాగుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లును అడ్డుకొవద్దు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటు

-సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ



**హైదరాబాద్,**
హైదరాబాద్‌లో గూగుల్ ఎఐ సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో ప్రభుత్వంతో గూగుల్ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకుంది. టి హబ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్, ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాఉబ, సెక్రటరీ జయేశ్ రంజన్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. కృత్రిమ మేధతో పాటు అంకుర పరిశ్రమలకు గూగుల్ తోడ్పాటును అందించనుంది. వ్యవసాయం, విద్య,రవాణారంగం, డిజిటల్ రంగంలో గూగుల్ సహకారం అందిస్తుందని ఆ సంస్థ ప్రతినధులు ప్రకటించారు.

## తమిళనాడుకు చేరుకున్న పవన్ కళ్యాణ్

-స్వామిమలై క్షేత్రంలో స్వామినాథన్ దర్శనం



**తంజావూరు**
దక్షిణ భారతదేశంలోని పుణ్యక్షేత్రాల పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తన పుణ్య క్షేత్ర యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు చేరుకున్నారు. కుంభకోణం సమీపంలోని స్వామిమలై క్షేత్రానికి వెళ్లిన ఆయన.. శ్రీ స్వామినాథ స్వామిని దర్శించుకున్నారు.. స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం చుట్టారు. కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు.. ఆది ప్రణవనాదం ఓంకార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై.. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు పవన్.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్.. సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు.. పంచ హారతులిచ్చారు.. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్థంభానికి మొక్కారు పవన్ కల్యాణ్.. ఇక, స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు పవన్.. ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.. స్వామినాథ స్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆదిదంపతులు సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు..

# స్వార్థం లేని నాయకుడు రేవంత్ రెడ్డి

-మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ



**వనపర్తి , ఫిబ్రవరి 13(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
గతపాలకుల శంకుస్థాపనలకు 22 కోట్ల నిధులు మంజూరు చేయడం అంటే స్వార్థంలేకుండా అభివృద్ధే ప్రధానలక్ష్యంగా ఎంచుకున్న స్వార్థం లేని నాయకుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు బి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తికి జీవో నెంబర్ 1 ఎమ్ ఎస్ జీవో ద్వారా ఐటీ టవర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22 కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయం గత ప్రభుత్వం ఎన్నికలస్టంట్గా వనపర్తి నాగవరంలో నిధులు మంజూరు చేయకుండా హడావుడిగా శంకుస్థాపన చేశారు అయినా కూడా ఎలాంటి స్వార్థం లేకుండా గత ప్రభుత్వం చేసినటువంటి కార్యక్రమం రాష్ట్రం గత పాలకుల నిర్వాకం వల్ల లక్షల కోట్లు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఆర్థిక ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చదువుకున్న వనపర్తి కొరకు వనపర్తి ప్రజలకుబహుమానంగా ఎలాంటి స్వార్థం లేకుండా 22 కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయము వారికి హృదయపూర్వకంగా వనపర్తి ప్రజల తరఫున ధన్యవాదాలు ఐటీ టవర్ నిర్మాణం వల్ల అనేకమంది స్థానిక యువతకు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి విదేశాలకు వెళ్లి అనేక కంపెనీలతో 50 వేల కోట్లు తో ఒప్పందం కుదుర్చుకున్నారు కంపెనీలు హైదరాబాద్ నగరము తోనే కాకుండా వనపర్తి లాంటి ద్వితీయ పట్టణాల్లో కూడా ఇలాంటి ఐటీ టవర్ రావడం వల్ల అనేక మంది యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి రాష్ట్రానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి వనపర్తి ప్రజలపై ప్రేమతో నిధులు మంజూరు చేయడం దానికోసం కృషి చేసిన తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డికి హృదయపూర్వకంగా అయన ధన్యవాదాలుతెలిపారు.

# వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం


-నిరసనల మధ్యే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం
-గందరగోళం మధ్య సభ వాయిదా



**న్యూఢిల్లీ**
'వక్ఫ్ సవరణ బిల్లు-2024'పై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రూపొందించిన నివేదికను కేంద్ర ప్రభుత్వం గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. జేపీసీకి చైర్మన్‌గా వ్యవహరించిన జగదంబికా పాల్, బిజెపి ఎంపీ సంజరు తదితరులు ఈ ముసాయిదా బిల్లుపై తమ నివేదికను హిందీ, ఇంగ్లీష్ భాషల్లో సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ బిల్లుపై నివేదికను రాజ్యసభ ఎంపీ మేధా కులకర్ణి సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం నెలకొంది. నివేదికపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. తాము సమర్పించిన డిస్సెంట్ (అసమ్మతి) నోట్‌ను తొలగించారంటూ నిరసనకు దిగారు. సభలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ 20 నిమిషాల పాటు వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభమైనప్పటికీ ప్రతిపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఈ నిరసనల మధ్యే ఈ నివేదికకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కాగా, జనవరి 29న ముసాయిదా నివేదికను జెపిసి ఆమోదించిన విషయం తెలిసిందే. బీజేపీ సభ్యులు సూచించిన 14 సవరణలను కమిటీ ఆమోదించింది. అయితే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఆప్, శివసేన(యూబీటీ), ఏఐఎంఐఎంతోసహా ప్రతిపక్ష సభ్యులు సూచించిన ప్రతి మార్పును కమిటీ తిరస్కరించింది. ఈ సవరణలతో వక్ఫ్‌బోర్డులలో ముస్లిమేతరులు కూడా సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుపై ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి త్వరితగతిన ఆమోదింపజేసుకుంది.

# మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో ఊరట

ముందస్తు బెయిల్ మంజూరు



**హైదరాబాద్,**
సినీ నటుడు మోహన్‌బాబుకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. జర్నలిస్టు పై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన సుప్రీంకోర్టులో ఫిటీషన్ వేశారు. దీనిపై గురువారం విచారణ జరిపిన న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసును జస్టిస్ సుదాంశ్ దులియా ధర్మాసనం విచారణ జరిపింది. గత విచారణ సందర్భంగా మోహన్‌బాబుపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు తెలంగాణ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా జర్నలిస్ట్‌పై జరిగిన దాడికి తాను బహిరంగంగా క్షమాపణ చెప్పానని.. నష్ట పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని మోహన్ బాబు ధర్మాసనానికి చెప్పారు. కాగా జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ సినీ నటుడు మోహన్‌బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మోహన్‌బాబు ఆయన కుమారుడు మంచు మనోజ్ మధ్య ఘర్షణల నేపథ్యంలో జల్‌పల్లిలో ఉన్న మోహన్‌బాబు ఇంటికి వార్తల కవరేజీ కోసం వెళ్లిన తనపై మోహన్‌బాబు దాడి చేశారని పేర్కొంటూ జర్నలిస్టు రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పహడీ షరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు కొట్టివేసింది. గత ఏడాది డిసెంబరు 10న మోహన్ బాబు తనయుడు మంచుమనోజ్ విజ్ఞప్తి మేరకు ఆయన వెంట మీడియా మోహన్‌బాబు ఇంటికి రాగా ఆయన ఒక విలేకరి దగ్గరున్న మైక్‌ను లాక్కొని తల మీద కొట్టారు. తీవ్ర గాయాల పాలైన విలేకరిని ఆస్పత్రిలో చేర్చారు.

# ఫాస్టాగ్‌లో కొత్త నిబంధనలు అమలు




**న్యూఢిల్లీ,**
టోల్ రహదారులపై టోల్ వసూలు కోసం ఉద్దేశించిన ఫాస్టాగ్ లావాదేవీలకు సంబంధించి నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ముఖ్యంగా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఫాస్టాగ్ వినియోగదారులకు కొత్తగా '70 నిమిషాల' వ్యవధిని నిర్దేశించింది. నిర్దేశిత సమయంలో బ్లాక్‌లిస్ట్‌లోంచి వైదొలగడంలో విఫలమైతే డబుల్ ఫీజు ఎదుర్కోవాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు ఫిబ్రవరి 17 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు జనవరి 28నే ఓ సర్క్యులర్ జారీ చేసింది. ఫాస్టాగ్‌లో తగిన బ్యాలెన్స్ లేకపోతే ఆ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. టోల్‌ప్లాజా రీడర్ వద్దకు చేరుకునే సమయానికి 60 నిమిషాల కంటే ఎక్కువ సేపు ఫాస్టాగ్ ఇన్‌యాక్టివ్‌లో ఉంటే కోడ్ 176 ఎర్రర్‌ను చూపి లావాదేవీని తిరస్కరిస్తారు. అలాగే, స్కాన్ చేసిన 10 నిమిషాల తర్వాత ఇన్‌యాక్టివ్‌లోకి వెళ్లినా ఇదే కారణంతో లావాదేవీని తిరస్కరిస్తారు. ఇలాంటి సందర్భంలో పెనాల్టీ కింద రెట్టింపు టోల్ ఫీజును చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క బ్యాలెన్స్ మాత్రమే కాదు.. కేవైసీ వెరిఫికేషన్ పూర్తి చేయకపోవడం, ఛాసిస్ నంబర్‌కు, వెహికల్ నంబర్‌కు మధ్య పొంతన లేకపోవడం వంటి కారణాలతో ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్‌లోకి వెళుతుంది. ఈ నిబంధన గురించి వాహనదారులు తెలుసుకోవడం ముఖ్యం. ఫాస్టాగ్‌ను చివరి నిమిషంలో రీఛార్జి చేసే అలవాటు ఉన్న వారు దీన్ని దృష్టిలో పెట్టుకుని ముందుగానే రీఛార్జి చేసుకోవడం మంచిది.